## సామాజిక సేవలు విస్తృతం చేయాలి 5 లో





18వ వసంతంలోకి..

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

సోమవారం 4 నవంబర్ 2024 పేజీలు 8








# శుభకార్యాల్లో ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, మేజర్‌న్యూస్:** ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఒంగోలులో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఒంగోలు నగరంలోని అంబేద్కర్ భవన్‌లో ఒంగోలు ఆర్ట్ ఫెస్ట్ సందర్భంగా పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. పలు పెయింట్స్‌ని తిలకించారు. అక్కడ నుండి నగరంలోని అయ్యప్పస్వామి దేవస్థానం నందు అన్న దానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ నుండి 35వ డివిజన్ నందు తానంచింతల లక్ష్మణ్ కుమార్తె ఓణిల వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం నగర పరిధిలోని ఏ-1 ఫంక్షన్ హాల్‌లో శిద్దా భరత్ కుమార్తె ఓణిల వేడుకల్లో పాల్గొ న్నారు. చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఒంగోలు నగరంలోని విష్ణు ప్రియా ఫంక్షన్ హాల్‌లో బెల్లం రవికుమార్ కుమా రుల పంచల వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ నుండి నగరంలోని డి6 ఫంక్షన్ హాల్‌లో కారుమంచి శ్రీనివాసరావు కుమార్తె ఓణిల వేడుకల్లో పాల్గొన్నారు. వల్లూరు దేవాలయంలో గడ్డం వెంకటేశ్వర్లు మొక్కులు సందర్భంగా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దామచర్లను ముందుగా నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. దామచర్ల వెంటపార్టీ ముఖ్యనేతలు ఉన్నారు.







# జంగమ వనభోజన మహోత్సవంలో ఎమ్మెల్యే దామచర్ల





**ఒంగోలు, మేజర్‌న్యూస్:** జంగమ అభివృద్ధి ఒంగోలు పట్టణ కమిటీ, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని వేమూరి లక్ష్మణ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్తీక మాస సామూహిక రుద్రాభిషేక, కుంకుమ పూజా కార్యక్రమాలల్లో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యల్లసిరి మల్లిఖార్జున, ముసునూరి కోటేశ్వరరావు, అధ్యక్ష వహించి దామచర్లకు సాదర స్వాగతం పలికారు.

ఈ సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్ధులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. జంగమ సోదర సోదరీమణులతో ఉత్సాహంగా కార్యక్రమం జరిగింది.

## చీరాల మార్కెట్లో లీగల్ మెట్రాలజీ దాడులు




వివరాలు 3 లో

# హెల్త్ ఫర్ ఆల్ కేవలం ఒక నినాదం మాత్రమే కాదు నిజమవ్వాలి

రేపల్లే, మేజర్‌న్యూస్: హెల్త్ ఫర్ ఆల్ అనేది కేవలం ఒక నినాదం గానే మిగిలిపోకుండా వాస్తవ రూపంలో దారిద్రియ రేఖకు దిగువనున్న నిరుపేదలకు, పేద లకు, లోయర్ మిడిల్ క్లాస్, మిడిల్ క్లాస్ కుటుంబా లకు ఉపయోగపడేలా వారిని ఆరోగ్యవంతులుగా చే యగలిగినప్పుడు, అంతేకాకుండా వారికి, వారి కుటు ంబాలకు ఆరోగ్య విషయంలో నిరంతరం సహాయపడే విధంగా మనము కార్యక్రమాలను రూపకల్పన చేసి అమలు చేసినప్పుడే హెల్త్ ఫర్ ఆల్ అనే నినాదానికి వాస్తవికత చేకూరుతుందని జిబిఆర్ ఫౌండేషన్ వ్యవ స్థాపకులు డాక్టర్ గోపాళం శివన్నారాయణ అన్నారు. ఆదివారం స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ రేపల్లెల సంయుక్త నిర్వహణలో శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ కళ్యాణమండపంలో ఆరోగ్య కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివన్నారాయణ మాట్లా డుతూ తమ జిబిఆర్ ఫౌండేషన్ ద్వారా ఆంధ్ర రాష్ట్రం లో మెడికల్ అసిస్టెన్స్ క్యాంపులను అనేక ప్రాంతాల వారిగా నిర్వహించి అక్కడి ప్రజలకు ప్రధానంగా మందులపైన పెట్టేటువంటి ఖర్చును తగ్గించేందుకు



వారు నిరంతరం క్రమం తప్పకుండా అవసరమైన మం దులను వేసుకునేలా ప్రోత్సహించడం కోసం ఈ క్యాం పులను నిర్వహిస్తున్నామని జిబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థా పకులు డాక్టర్ గోపాళం తెలియ జేశారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను కేంద్రంగా చేసుకొని ఈ ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఆరోగ్య శిబిరం కన్వీనర్ కోమలి మాట్లాడుతూ ఎంతో ఖరీదైన మందులను నాణ్యత గల మందులను సరా సరి మెడికల్ కంపెనీలతో సంప్రదించి మం దులను సేకరించి కొంత మేరకు తమ ఫౌండేషన్ భరి ంచి ప్రజలలో నిబద్ధత కోసం తక్కువ మొత్తాన్ని వారి వద్ద నుంచి తీసుకోవడం జరుగుతుందని, ఈ క్యాంపు ద్వా రా తప్పనిసరిగా పేద బలహీన వర్గాలకు ఆరోగ్య విష యంలో వారికి ఆర్థిక భారం తగ్గించబడుతుందని తెలి యజేశారు. ఈ కార్యక్ర మంలో దాదాపుగా 50 మం ది అవసరమైన వ్యక్తులకు వారి మెడికల్ రిపోర్ట్స్ ను పరిశీలించి తక్కువ ఖరీదులో మందులు అందజే య డం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రేపల్లె బ్రాంచ్ కార్యదర్శి ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు సంజీవని ఎమర్జెన్సీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వసంతం వీరరా ఘవయ్య, డాక్టర్ జి మహేష్ కుమార్ ఎండి జనరల్, డాక్టర్ వంశీ కృష్ణ రెడ్డి, డాక్టర్ దావు లూరి ప్రభాకర్ రావు మెడికల్ అండ్ కల్చరల్ అసోసి యేషన్ పరు చూరి శ్రీనివా సరావు, జి బాపారావు, నంబూరు సత్య ప్రసాద్, సంజీ విని హాస్పెటల్ స్టాఫ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ధూళి పాళ్ళ వాసు, మోపిదేవి వెంకటేశ్వర రావు, అడుసు మల్లి ప్రభాకర్‌రావు సయ్యద్ కరీముల్ల తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు చింతాయపాలెం విద్యార్థులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: 68వ ఎస్ ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్ర స్థాయి పోటీలకు అక్టోబర్ 26 నుంచి 29 వరకు విజయ వాడలో నిర్వహించిన పోటీలలో చింతాయపాలెం విద్యా ర్థులు అండర్ -14 బాలుర విభాగంలో పిట్టు చిన్న అయ్యప్ప రెడ్డి సైక్లింగ్ పోటీలలో మూడవ ప్లేస్, ట్రాక్ సైకిల్ వన్ కిలోమీటర్ లో మూడవ ప్లేస్ లో విజయం సాధించాడు. అండర్ -17 ,బాలుర విభాగంలో కుంచాల భవాని శంకర్ రెడ్డి 20 కేఎం రోడ్డు ఈవెంట్లో బంగారు పతకం కైవసం చేసుకుని డిసెంబర్ 3 నుంచి 5 వరకు జార?ండ్ రాష్ట్రం రాంచీలో జరిగే జాతీయ స్థాయి పోటీ లలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట వెంకటరాజు పీడీ ఎం గోపి తెలియజేశారు. ఈసంద ర్భంగా విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాబు నాగేంద్ర ముఖ్య అతిథిగా దత్త దేవాష్టకం విడుదల



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని వేద పాఠశాలలో బ్రహ్మశ్రీ కపిలవాయి అగ్ని హోత్ర సోమ యాజుల వారి చేతుల మీదుగా దత్తదేవాష్టకం విడుదల చేయబడింది.5 నిముషాల నిడివి కల్గిన ఈ అష్టకాన్ని పట్టణానికి చెందిన యువకుడు పవన్ శ్రీ పసుపులేటి సంగీతం సమకూర్చి స్వయంగా పాడారు. ఈ అష్టకాన్ని పట్టణానికి చెందిన కవి, రచయిత, అధ్యాపకులు పోలా సం వీరాంజనేయులు రచించారు. ఈ విడుదల కార్యక్ర మానికి బాబు నాగేంద్ర ముఖ్య అతిథి గా హాజరయ్యి వీరాంజనేయులుని, పవన్ శ్రీ పసుపులేటి ని అభి నందించారు. కార్యక్రమంలో వేద గురువులు, వేద విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బీపీ షుగర్ వైద్యశిబిరం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ,తిమ్మ రాజు కృష్ణమూర్తి మెమో రియల్ ఆధ్వర్యంలో మంతెన సత్యనారాయణరాజు సహకారంతో ఉచిత బీపీ షుగర్ వైద్యశిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ప్రముఖ వైద్యు లు చల్లా రామ్మోహన్ రావు పాల్గొని 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను ఉచి తంగా అందజేశారు.ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, ఏ. వెంకటేశ్వర్లు, పెను మెత్స బాపిరాజు,తునుగుంట్ల లలితబాబు,వెంకటేశ్వ రరె డ్డి, కాటూరి బాజి,శ్రీనివాసరెడ్డి ,జిడుగు వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## పిఎల్ నారాయణ కు నివాళులర్పించిన సాహితీ భారతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు నాటక రంగ ఖ్యాతిని దేశవ్యాప్తంగా ప్రజ్వలింప చేసిన వారిలో పి ఎల్ నారాయణ ఒకరిని రావూరి నరసింహ వర్మ అన్నారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేట లోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన పి ఎల్ నారాయణ వర్ధంతి సభకు వర్మ అధ్యక్షత వహించారు. పి ఎల్ నారాయణ బాపట్ల వాసి అని వారి కుటుంబీకులు రామకృష్ణ లంచ్ హోమ్ అనే హోటల్ నిర్వహించే వారన్నారు. వారు తెలుగు తమిళ భాషలలో దాదాపు 300 ల సినిమాలలో నటించి కళా హృదయులను అలరింపచేశారన్నారు. మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ పి ఎల్ నారాయణ తెలుగు నాటక రంగంలో ఒక ప్రభంజనాన్ని సృష్టించారన్నారు వారు ఏ పాత్రలోనూ నటించలేదని వారు ధరించిన ప్రతిపాత్ర లోను జీవించారని, జీవం పోశారని అన్నారు. వారు బాపట్ల వారగుట బాపట్లకు గర్వకారణం అని ప్రశంసించారు. ఆదం షఫీ మాట్లాడుతూ యజ్ఞం సినిమాలో పి ఎల్ నారాయణకు ఉత్తమ సహాయ నటునిగా జాతీయ పురస్కారం లభించిందని అన్నారు. పి ఎల్ నారాయణ నాలుగు నంది అవార్డులను గెలు పొం దారన్నారు. అర్ధరాత్రి స్వాతంత్రం అనే సినిమాకు ఉత్తమ సంభాషణల రచయితగా నంది అవార్డు లభించింది అన్నారు. వారు ఊరేగింపు అనే సినిమాకు దర్శకత్వం కూడా వహించారని పేర్కొన్నారు. ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, పువ్వాడ వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి శ్రీరామచం ద్రమూర్తి, కే కాళిదాసు తదితరులు పి.ఎల్ నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## నూతన యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలో ని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాల యంలో శనివారం రాత్రి మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావే శానికి ముఖ్య అతి థిగా జిల్లా అధ్యక్షు లు వీరారెడ్డి, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి రమణారెడ్డి, పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ సత్య నారాయణ రెడ్డి హాజరై నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఈ.రమణారెడ్డి, అధ్యక్షు లుగా డాక్టర్ మొర్రి పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా ఈ.వెంకటేశ్వర్లు, ట్రెజరర్ వి.సుబ్బరాయుడు, సహాధ్య క్షులుగా సయ్యద్ ఖాదర్, సహాధ్యక్షురాలుగా బి.అనురాధ తదితరులను ఎన్నుకు న్నా రు. అధ్యక్షులు మొర్రి పిచ్చయ్య మాట్లా డుతూ ఉపాధ్యాయుల సమస్య లు పరిష్కరించ డానికి, సంఘం అభి వృద్ధికి నూతన కమిటీ సభ్యులం కృషి చేస్తామ ని తెలియజేశారు. నూతన కమి టీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నటువంటి సభ్యు లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఈ నెల 9న సి.పి.ఎం. పట్టణ 2 వ మహాసభ



రేపల్లె, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) సి.పి.ఎం రేపల్లెపట్టణ 2వ మహాసభ నవంబర్ 9న జరుగు తుందని సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్.మణిలాల్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక సిపిఎం కార్యాల యం లో విలేకరులతో మాట్లాడుతూ నవంబర్ 9వ తేదీన రేపల్లె లో మైనేని సీతారామయ్య కళ్యాణమండపంలో మహాసభ జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు,సిపిఎం అఖిలభారత మహాసభలు నేపథ్యంలో క్రింది స్థాయివరకు 3 సంవ త్సరాలకు ఒకసారి గతఉద్యమాలను సమీక్షించుకొని, నూత నకమిటీలు ఎన్నిక,భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకు నేందుకు జరిగే మహాసభలో భాగంగా రేపల్లె పట్టణంలో పలు ప్రజాసమస్యలపై తీర్మానాలు చేయుటం ఎజెండాగా మహాసభ జరుగుతుందని ఈ మహాసభకి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి,జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య తదితర నాయకులు హాజరవుతారని కావున రేపల్లె పరిధిలో సిపిఎం సభ్యులు,సానుభూతిపరులు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో సిపిఎం నేతలు కె.ఆగస్టిన్,కే.రమేష్ ,జి.దానియేలు, డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చలికాలంలోచెవి ముక్కు గొంతు వ్యాధుల పట్ల జాగ్రత్తలు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: చెవి ముక్కు గొంతు సమస్యలు ఉన్న వారు చలి కాలంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ ఫైరోజ్ అన్వర్ అన్నారు.కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో బాపట్ల అన్వర్ చెవి ముక్కు గొంతు వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో డాక్టర్ అన్వర్ పాల్గొని 40 మందికి వైద్య పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్య క్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, ట్రెజరర్ పెనుమెత్స బాపిరాజు, జిడుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో చదవటం నాకిష్టం



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం నాకిష్టం కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పలు పుస్తకాలను, దినపత్రికలను, ప్ర ముఖుల చరిత్రను ఇష్టంగా చదువుకొని సంతోషం వ్యక్తం చేసినట్లు గ్రంథాలయ నిర్వహకులు గుమ్మడి వర్ధన రాజు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు గ్రంథాలయానికి పంపించే విధంగా ప్రోత్సహించాలని వర్ధన్ రాజు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నీటి సమస్యను పరిష్కరించాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగు టూరు గ్రామ నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులుపునాటి ఆంజనేయులు పేర్కొన్నారు. సిపిఎం టంగుటూరు ఏరియా మహాసభ ఆది వారం టి.రామ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాగాయకుంటకు 26 ఎకరాలను కేటాయించి చెరువు తవ్వించి ముసి, పాలేరు నుండి నీటిని



చెరువుకి తరలించి టంగుటూరు గ్రామ ప్రజల నీటి సమస్యలు తీర్చాలన్నారు. టంగుటూరు రైల్వే ప్రధాన గేటు వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిం చాలని తెలిపారు. టంగుటూరు కొత్త కాలనీలో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కె.ఆంజనేయులు, జి.శ్రీని వాసులు, వి.బాలకోటయ్య, పి.రవికుమార్, బి.శివ య్య, జి.సాల్మన్, టంగుటూరు, సింగరాయకొండ, జరు మల్లి మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు, అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్‌గా టి.రా ము, వి.మోజెస్, పి.వెంకట్రావు, వీ.సింగయ్య, షేక్ మేరాస్ తదితరులు కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

## నారాయణస్వామిని దర్శించుకున్న బుజ్జి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో కోవిలం పాడు పంచాయతీ ప్రముఖులు షేక్ బుజ్జి(సర్పంచ్)స్వామి వారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు స్వామి వారి శేషవస్త్రంతో బుజ్జిని సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బుజ్జి, గోను చంద్రశేఖరరెడ్డి, కె.వెంకట రావు, పలువురు ఉన్నారు.

## 5న ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం ఈనెల 5వతేది ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు ఉపాధి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పథకం కింద 2023వ సంవత్సరం ఏప్రెల్ నుండి 2024 మార్చినెల వరకు చేపట్టిన పనులకు సంభందించి ఇటీవల సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో నిర్వహించిన పనుల గుర్తింపు లోటుపాట్లపై ఇచ్చిన నివేదికలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో సామాజిక తనిఖీ బృందాలు బహిరంగంగా నివేదికను వివరిస్తారని మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొనగలరని ఉపాధి అధికారులు తెలిపారు.

## హత్యాయత్నం కేసులో ముద్దాయి అరెస్ట్

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని చాపలమడుగు గ్రామ ఎస్సి కాలనీకి చెందిన చల్లగుండ్ల సామ్రాజ్యం తండ్రి చిన్న ఏసు (రోగయ్య) అను వ్యక్తి అతని భార్య చల్లగుండ్ల ఎస్తేరు రాణిపై గొడ్డలితో కొట్టి హత్యాయత్నం చేసి గాయపరచగా ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుల్లలచెరువు ఎస్సై యల్.సంపత్ కుమార్ హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ముద్దాయి చాపలమడుగులో ఉన్నాడని తెలుసుకున్న ఎస్సై ఆదివారం ఉదయం ముద్దాయి అయిన చల్లగుండ్ల సామ్రాజ్యం తండ్రి చిన్న ఏసు (రోగయ్య)ని అతని ఇంటి వద్ద అరెస్ట్ చేసి మార్కాపురం కోర్టులో హాజరుపరచగా ముద్దాయికి కోర్టు రిమాండ్ విధించిందని ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు.

## కారుమూరి నాగేశ్వరావుని కలిసిన పోశం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: విజయవాడలో ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వర రావుని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గొంగటి శ్రీకాంత్ రెడ్డి, దర్శి మండలం పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, వైస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, తాళ్లూరు మాజీ ఎంపీపీ పోశం మధుసూదనరెడ్డి, బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## బులియన్ మర్చంట్ అషోసియేషన్ కమిటీ అధ్యక్షుడుగా గ్రంధే సురేష్



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణంలో నూతన బులి యన్ మర్చంట్ అసోసి యేషన్ నూతన కమిటీని ఆది వారం నాడు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.బులియన్ మర్చంట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సత్య జ్యువెలర్స్ అధినేత గ్రందె సురేష్ నీ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కార్యదర్శి గా జి.ప్రవీణ్ కుమార్,ట్రేజర్ అరవీటి కేశవ,గౌరవ అధ్యక్షుడు తిరివీధి వెంకట సత్యనారాయణ,అచ్యుత పెద వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా కందగట్ల కేశవ మహబూబ్ బాషా తో పాటు మిగతా సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా గ్రందే సురేష్ మాట్లాడుతూ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నన్ను ఎంపిక చేసిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చీరాల మార్కెట్లో లీగల్ మెట్రాలజీ దాడులు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల కూరగాయల మార్కెట్‌లో ఆదివారం తూనికలు కొలతలు శాఖ, బాపట్ల జిల్లా, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం, బాపట్ల వారి ఆద్వర్యంలో తూనికలు, కొలతలకు సంబంధించి వినియోగదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా హాజరైన తూనికలు కొలతలశాఖ డిప్యూటి కంట్రోలర్ కె.ఐజక్ మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువులపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. కొనుగోలు చేసే వస్తువులు తగినంత బరువు, నాణ్యతతో కూడి ఉన్నవో లేదో పరిశీలించుకోవాలన్నారు.చీరాల మార్కెట్ నందు వ్యాపారులు వివిధ రకాలైన పాత్రలను వినియోగించి కూరగాయలు తూకం వేస్తున్నారన్నారు. కాటా వేసేటప్పుడు పాత్రతో సహా సున్నా చూపించాలని, కానీ,కొందరు వ్యాపారస్తులు గిన్నెలతో సహా బరువు తూయటం గమనించామన్నారు. ఆవిధంగా చేసేవారిని గుర్తించడం జరిగిందని, మరొకసారి ఈ విధంగా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. వినియోగదారులు టోల్ ఫ్రీ నంబరు 1967కు ఫిర్యాదు చేసినట్లయితే, విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కంట్రోలర్ పి.లిల్లీ, సాంకేతిక సహాయకడు బేగ్, మేలుకొలుపు వినియోగదారుల సంఘం సభ్యుడు ఆర్.లక్ష్మి నారా యణ, తూనికలు కొలతల శాఖ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగం అంతం.. డివైఎఫ్ఐ పంతం




కనిగిరి, మేజర్‌న్యూస్: భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కనిగిరిలోని సుందరయ్య కాలనీలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవి పిచ్చయ్య జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కేవి పిచ్చయ్య మాట్లాడుతూ 1980 సంవత్సరంలో పంజాబ్ రాష్ట్రంలోని లుధియానా గ్రామంలో ఏర్పడిన డివైఎఫ్ఐ ఇప్పటివరకు నిరుద్యోగుల యువతి యువకుల సమస్యల కోసం నిరంతరం పోరాడు తున్న సంఘం డివైఎఫ్ఐ అన్నారు. ఆనాటి కాలంలోనే మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వము అనే నినాదంతో ఎంతోమంది త్యాగం చేసి దేశం కోసం ప్రాణాలర్పించారని తెలిపారు. ఈనాటి పాలకులు ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అమ్ముతూ ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులు మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు జీవి శ్రీనివాసులు రెడ్డి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పి.నరేంద్ర, కమిటీ సభ్యులు నారాయణ, కాశయ్య, వలి, నవీన్, నేహా మాత్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి పాండురంగారావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ అంతం: బీవి సాగర్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి అనేది పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఏకైక లక్ష్యంతో నిరంతరం ప్రతి ఒక్కరు కృషి చేయాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీవి సాగర్ పేర్కొన్నారు. నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల వసతి గృహంలో ప్రకాశం జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా? ఐఇసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కె. మాదవి విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు సామాజిక స్పృహ కలిగి సమాజ సేవలో భాగస్వాములు కావాలని హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత చూపించకూడదని వారి పట్ల ప్రేమ ఆప్యాయత చూపించాలనిన్నారు. జాతీయ టోల్ ఫ్రీ ఎయిడ్స్ 1097 ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ భారతి సీత, నాగులప్పలపాడు అవుట్రిచ్ వర్కర్స్ ఎం. మల్లేశ్వరి, కె. దుర్గా, ఎం. మల్లేశ్వరి, పిఈలు ఎం. దివ్య, పాఠశాల సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ ప్రముఖపాత్ర




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి పోరాటం చేసి సాధిస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంస్థ ఐక్యఉపాధ్యాయఫెడరేషన్(యుటిఎఫ్) అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓ.వీరారెడ్డి అన్నారు. ఆదివారం యుటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం స్వర్ణోత్సవ వేడుకలు సిఎస్ పురం వి.ఆర్.నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించి అనంతరం స్వాతంత్ర్య సమర యోధులు, యుటిఎఫ్ అభివృద్ధికి కృషిచేసిన ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ కీలకపాత్ర పోషిస్తున్నట్లు అదేవిధంగా యుటిఎఫ్ సంఘం అభివృద్ధి కోసం కుటుంబాలను సైతం పక్కనపెట్టి పోరాడిన సంఘం పెద్దలకృషితో యుటిఎఫ్ గుర్తింపు వచ్చినట్లు అన్నారు. అదేవిధంగా 117 జి.ఓ వలన విద్యావ్యవస్థ నిర్వీర్యం అయినట్లు ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు, సిపియస్ రద్దు, పీఆర్‌సి అమలు, ఐఆర్ కోసం, డీఏ బకాయిలు ఇతర ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అని యుటిఎఫ్ మరింత అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషిచేయాలని ఉపాధ్యాయుల సమస్య పరిష్కారం యుటిఎఫ్ లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని బోయమడుగుల పంచాయతీ వెంకటాయచెరువు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఆవుల వెంకటేశ్వరరావు బ్యాగులు సమకూర్చారు. అనంతరం ఇటీవల జిల్లాఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న యన్.వెంకటరామయ్య, జి.రత్తమ్మ, వి.సరోజనమ్మ, బ్యాగుల దాత ఆవుల వెంకటేశ్వరరావు, సీనియర్ సంఘ ఉపాధ్యాయులను పూలమాలలు దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. యుటిఎఫ్ మండలశాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లాఅధ్యక్షుడు ఓ.వీరారెడ్డి, కార్యదర్శి ఏ.సురేష్, ఎంఇఓలు ఆర్.కొండారెడ్డి, జె.ప్రసాదరావు, సంజీవి, ఆర్.శ్రీనివాసులు, యు.నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు హస్తి వీరాంజనేయులు, షేక్ రజియా, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు పంగులూరులో మూడు గంటలు విద్యుత్ అంతరాయం

పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పంగులూరు మండల విద్యుత్ జేఈ ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సంస్కరణలో భాగంగా పంగులూరు విద్యుత్ సబ్ స్టేషన్ లో సర్క్యూట్ బ్రేకర్ ఏర్పాటు చేస్తున్నామని, అందువలన మూడు గంటల పాటు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు తమకు సహకరించవలసిందిగా కోరారు.

## ఉమ్మడి గుంటూరు జిల్లా మల్లఖంబ్ ఎంపికలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతాయపాలెం హైస్కూల్ లో ఈ నెల 5 న మల్లఖంబ్ అండర్ -19 బాలురు,బాలికల జట్ల ఎంపిక జరుగు తుందని స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసిం హారావు తెలిపారు.ఈ ఎంపికలకు వచ్చే క్రీడాకారులు ఆధార్, పుట్టినరోజు సర్టిఫికెట్,మార్కుల లిస్టు,స్కూల్, కళాశాల స్టడీ సర్టిఫికెట్ తీసుకురావాల న్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 8 నుంచి 9 వరకు భీమవరంలో జరిగే పోటీలలో వీరు పాల్గొంటారని తెలిపారు. ఈ ఎంపికలను చింతాయపాలెం హైస్కూల్ పి డి గోపి పర్యవేక్షణ చేస్తారని నరసిం హారావు తెలియజేశారు.

## విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ పోటీ పరీక్షల్లో నారాయణ విద్యార్థినీలు ప్రతిభ






ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని భాగ్యనగర్ ధారావారితోటలో ఉన్న నారాయణ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ వారు నిర్వహించిన కాంపిటీటివ్ పరీక్షల్లో ప్రతిభను కనబర్చి బహుమతులు సాధించారు. 10వ తరగతి విద్యార్థినీ నేహ మొదటి బహుమతిని సాధించగా, రెండు, మూడు బహుమతులను 9వ తరగతి విద్యార్థినీలు కావ్య సుధ, ప్రియ లు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఏజిఎం వేదవతి, ప్రిన్సిపల్ నిరూ ప్, ఏడి ఆంజనేయులు పాల్గొని విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడారు. చదవు అంటే కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాదు, సమాజంలోని అన్నీ రంగాల ముం దు, అంశాల పట్ల అవగా హన పెం చుకో వడం, కరెంట్ అఫైర్స్ గురించి తెలుసు కోవాలన్నారు. ముఖ్య మైన విష యాలం దు విద్యార్థులు అవగాహన కల్గి ఉండా లని, నారాయణ సంస్థలు విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. బహుమతులు సాధించి న వారిని ప్రసంశించారు. ఐవోసి కంపెనీ డిజీఎం కమ లాకర్, సీనియర్ మేనేజర్ అప్పారావు, ఎస్కె మొయినుద్దీన్ సహకారంతో ఈ కాంపి టేషన్ విజయవంతంగా ముగిసింది.

## మంత్రి రామా నాయుడును కలిసిన హర్ష ప్రియం దేవ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర మంత్రి నిమ్మల రామా నాయుడును ఆంధ్ర కేసరి యూనివర్శిటీలోఎన్.ఎస్.ఎస్. సమన్వయ కర్తగా పని చేస్తున్న డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అమరావతిలోని మంత్రి ఛాంబర్‌లో ప్రత్యేకంగా కలుసుకున్నారు. వారి మధ్య ఉన్న స్నేహాన్ని నెరమవేసుకున్నారు. డాక్టర్ హర్ష తన కాలేజీ కాలం నాటి మిత్రుడైన డాక్టర్ డాక్టర్ రామా నాయుడును కలుసుకొని హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. అంతే కాకుండా పలు అంశాలపై చర్చించారు. తన మిత్రుడు డాక్టర్ నిమ్మల రామా నాయుడు భవిష్యత్ లో ఇంకా ఉన్నతమైన పదవులను పొందాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆదివారం విలేఖరులకు తెలిపారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రధానఅర్చకులు యం.ప్రసాదశర్మ అధ్వర్యంలో అర్చకుల బృందం పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం స్వామివారిని ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం గోశాలలో గోపూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం దేవస్థానం వారి అధ్వర్యంలో మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి కర్పూరహారతులు ఇచ్చారు. అనంతరం దాతల సహకారంతో దేవస్థానం వారి అధ్వర్యంలో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది, పాల్గొన్నారు.

## హెల్త్ ఫర్ అల్ ఆరోగ్య శిబిరం జనవరి 5 న



రేపల్లే, మేజర్‌న్యూస్: జిబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరి 5వ తేదీన హెల్త్ ఫర్ ఆల్ ఆరోగ్య శిబిరం ఏర్పా టు చేయబడుతుందని ఇండియన్ మెడికల్ అసోసి యే షన్ రేపల్లె బ్రాంచ్ కార్యదర్శి ప్రముఖ పిల్లల వైద్య నిపు ణులు సంజీవని ఎమర్జెన్సీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య తెలి పారు. ఆదివారం జిబిఆర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొదటి ఆరోగ్య శిబిరం అనంతరం డాక్టర్ వసంతం మాట్లాడుతూ మరల ఈ ఆరోగ్య శిబిరం జనవరి 5వ తేదీన నిర్వహించబడుతుందని అలానే ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ మంచి అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని వచ్చే క్యాంపు కొరకు ఈ సందేశం మరింత మంది పేదలకు అవసరత ఉన్నవారికి చేరే విధంగా చూస్తామని తెలిపారు. క్యాంపు నిర్వహకులు జిబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోపాళం శివన్నారాయణ ఆధ్వర్యంలో చేపడు తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవిని హాస్పెటల్ స్టాఫ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ కార్య నిర్వాహక కమిటీ సభ్యులు ధూళి పాళ్ళ వాసు, మోపిదేవి వెంకటేశ్వ రరావు, అడుసు మల్లి ప్రభాకర్ రావు సయ్యద్ కరీము ల్లా తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సిఎస్ పురం వడ్డెపాలెం ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలలో జిల్లాకార్యదర్శి ఏ.సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నిక కార్యక్రమంలో మండలశాఖ నూతన అధ్యక్షుడుగా నారిశెట్టి వెంకటరామయ్య, ప్రధానకార్యదర్శిగా షేక్ పాదుషా, గౌరవ అధ్యక్షులుగా గోదాసు వేమనారాయణ, సహధ్యక్షులుగా షేక్ చాంద్ బాషా, యం.సత్యవతి, కోశాధికారిగా కె.వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా షేక్ రేష్మా, యన్.సుజాతరాం, పి.రవీంద్ర, యం.నారాయణరెడ్డి, జి.రత్తమ్మ, జి.గోపినాగేంద్ర, యన్.భాస్కరరావు, జిల్లా కౌన్సిలర్లుగా షేక్ రజియా, ఐ.కొండయ్య, వి.సాంబశివరావు, ఏ.సురేష్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు యుటిఎఫ్ సంఘం సీనియర్ నాయకులు అభినందించారు. అనంతరం నూతన కార్యవర్గం సమావేశమై ఉపాధ్యా యులకు సంభందించి పలుసమస్యలపై తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాసులు ఇస్తేనే బిల్లు చేస్తాం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: దేశానికి పట్టుకొమ్మలు రైతులే అయితే ఇప్పుడు గ్రామాలలో కొందరు రైతులకు రెక్కాడితే గాని కడుపు నిండని పరిస్థితి అలాంటిది రైతులకు ఎంతగానో ఉపయోగపడేది దేశంలో ఏదైనా పథకం ఉన్నది అంటే అది ఒక్క జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రైతులకు ఉపయోగపడే అలాంటి పథకానికి తూట్లు పొడుస్తున్నారు పుల్లలచెరువు మండల ఉపాధిహామీ సిబ్బంది. ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం పిడికిటివానిపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన రైతులు 2022-2023 సంవత్సరంలో పండ్ల తోటల పెంప కంలో భాగంగా ఫిబ్రవరి నెలలో జామ మొక్కలు తెచ్చుకొని నాటుకోవడం జరిగింది. అప్పటి అధికారులు పొలాలను తనిఖీ చేసి వాటికి సంబంధించినటువంటి గుంతల తీసినం దుకు, మొక్కలు నాటినందుకు కొలతల బుక్‌లో కొలతలు నమోదుచేసి బిల్లులు చేయడం జరిగిందని రైతులు తెలి పారు. కానీ ఆ తర్వాత నెల నుంచి పిడికిటివానిపల్లి గ్రామా నికి సంబంధించిన రైతులకు నేటి వరకు ఎటువంటి వాచ్ అండ్ వాచ్ బిల్లులు కానీ నీళ్లు పోసినందుకు నీళ్ల బిల్లులు గాని చేసిన పరిస్థితులు లేవని వాపోతున్నారు. సంబంధిత అధికారులను, టెక్నికల్ అసిస్టెంట్ వెంకట మూశివను గ్రామ రైతులు ఎన్నిసార్లు అడిగినా మీ మొక్కలు లేవు అని సమాధానం చెబుతున్నరే తప్ప రైతుల పొలాల దగ్గరకు వచ్చి తనిఖీ చేసిన పరిస్థితి ఏడు నెలలలో ఒక్కసారి కూడా లేదని అంటున్నారు. ఏడు నెలలైనా ఒక్కసారి కూడా పొలంలోకి వచ్చి చూస్తే కదా మొక్కలు బ్రతికి ఉన్నాయో లేదో అని తెలిసేది అసలు ఫీల్డ్ మీదకు రాకుండానే మొక్కలు చనిపో యాయి అని అనడం సరైనది కాదని రైతులు అధికారులను అడుగుతున్నారు. గత ఏడు నెలలకు సంబంధించిన మొక్క లు బిల్లులు పెట్టమని టెక్నికల్ అసిస్టెంట్ ను ఎన్నిసార్లు అడిగిన ఈ రోజు పెడతా రేపు పెడతా అని కాలం గడుపుతు న్నాడే తప్ప బిల్లులు మాత్రం పెట్టడం లేదని రైతులు అంటున్నారు. బిల్లులు పెట్టాలి అంటే అధికారులకు ఎంతో కొంత ముట్టచెప్పితేనే తప్ప బిల్లులు పెట్టమని రైతులకు చెప్పకనే చెప్పున్నారని రైతులు వాపోతున్నారు. మా బిల్లులు మాకు చెల్లించటానికి నెలలు తరబడి వేచిచూడాల్సిందేనా అని ప్రశ్నింస్తున్నారు. పిడికిటివానిపల్లి గ్రామంలోని రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు సకాలంలో చెల్లించకపోతే జిల్లా అధికారుల వద్దకు తీసుకుపోతామని రైతులు చెప్తున్నారు.

# ఆశ్రమ విద్యార్థులకు పరుపులు పంపిణీ




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం జీవీకేసి స్వామి దయానంద సేవాశ్రమం నందు గల విద్యార్థులకు పట్టభద్రుల సంఘం పిలుపుమేరకు పూర మస్తాన్ రావు, శివరాజకుమారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం వసతి గృహ విద్యార్థులకు 40 పరుపులు పంపిణీ, పెన్నులు ఎరేజర్లు షార్ప్నర్లు విద్యార్థులకు అందజేయుట జరిగినది. ఈ సందర్భంగా మస్తాన్‌రావు మాట్లాడుతూ విద్యార్థులలో ఏకాగ్రత, సమయ భావము పెంపొందింప చేసుకోవాలని కోరినారు. అదేవిధంగా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ మస్తాన్ రావు సేవలను కొనియాడినారు. వారు చీరాలలో ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు ఉచిత భోజనము మధ్యాహ్నం పూట పంపిణీ చేయుట గొప్ప విషయమని అంటూ, ఇ చ్చట ఉన్నటువంటి బాలుర నిమిత్తము కోరగానే 40 పరు పులను దాతల సహకారంతో ట్రస్టు ద్వారా సేకరించి పంపి ణీ చేయడం జరిగినదని అన్నారు. సంఘం కార్యదర్శి సుం కర వెంకట లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ కొన్ని వేల మందికి విద్యా బోధన చేసిన నాగబాబుకి, నిరంతరం సేవలో ఉండే మస్తాన్ రావు, శివరాజకుమారులకు ప్రత్యేకమైనటువంటి ధన్యావాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు దిలీప్ కుమార్, కొసనం నాగబాంబ, మస్తాన్ రెడ్డి, పూల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు శ్రీమన్నారాయణ, సు బ్బారావు, లలిత, సేవక్ సుబ్రహ్మణ్యం,లక్ష్మి, వీరమ్మ, కృష్ణ పాల్గొన్నారు.

# గుంతలు లేని రోడ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం



పర్చూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన మిస్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు సంతరావూరు, ఇంకొల్లు ఆర్ అండ్ బి రోడ్ బ్యాచ్ వర్క్ పనులకు తెలుగుదేశం పార్టీ నాయకులు కొబ్బరి కాయలు కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పొద వీరయ్య ,నాయుడు హనుమంతరావులు మాట్లాడుతూ గుంతలు లేని రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పాలనలో రోడ్ల పరిస్థితి అద్వానంగా ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లకు మహర్దశ పట్టిందన్నారు. ఎమ్మెల్యే ఏలూరి అధ్వర్యంలో ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని సిమెంట్ రోడ్లు నిర్మాణమే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు యార్లగడ్డ లక్ష్మి, గుంజి వెంకటరావు, ఇంకొల్లు పట్టణ అధ్యక్షుడు మార్క్, నాయకులు దేవతోటి నాగరాజు వెంకటేశ్వర్లు సురేష్ వెంకట్రావు, తూమటి శ్రీను, కర్రి శ్రీను, రాజేష్ సునీల్, వీర స్వామి, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# రెండో రోజు చేరిన రిలే నిరాహార దీక్ష



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి గ్రామంలో శిథిలావస్థలో ఉన్న వైద్యశాలను పునర్ నిర్మించాలని కోరుతూ స్థానికుడి చెరుకూరి రాంబాబు చేస్తున్న రిలే నిరాహార దీక్ష రెండో రోజు చేరుకుంది. ఆదివారం బాపట్ల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ పందిళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం సందర్శించి అనంతరం నిరాహార దీక్ష చేస్తున్న చెరుకూరు రాంబాబును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త బిల్డింగ్ నిర్మాణానికి నిధులు ఉన్నాయని, విడుదల కోసం ప్రపోజల్ పెట్టామని త్వరలో విడుదలవుతాయని తెలుపుతూ రిలే నిరాహార దీక్షను విరమింప చేయాలని ప్రయత్నించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గతంలో కూడా రెండుసార్లు ఇలా హామీ ఇచ్చారని, కానీ నిర్మాణం జరగలేదని వైద్యశాల నిర్మాణం జరిగే వరకు దీక్ష విరమించేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పందిళ్ళ పల్లి వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ ఆదిత్య, జిల్లా 104 కోఆర్డినేటర్ డాక్టర్ బి. వీర బ్రహ్మం, స్టాఫ్ నర్స్ కే.చామంతి, బి.నరసింహారావు, హెచ్.ఎస్.కె పిచ్చయ్య, పందిళ్ళపల్లి శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి సుశీల తదితరులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో చదవటం మాకిష్టం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు శాఖ గ్రంథాలయంతోపాటు గ్రంథా లయానికి అనుబంధ శాఖ అయిన చాకిచర్ల బుక్ డిపాజిట్ సెంటర్‌లో చదవడం మా కిష్టం కార్యక్రమం ఆది వారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నీతి కథలు, జాతీయ నాయకుల చరిత్రలు తదితర పుస్తకాలు చదవడం జరిగింది. గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వర రావు, బుక్ డిపాజిట్ సెంటర్ నిర్వాహకురాలు సుదర్శి అపర్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

## దేవాదాయ శాఖ తరపున దేవాలయాల పరిశీలన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా లో గల నూతనముగా దేవాదాయ శాఖలో సెక్షన్ 43 కింద రిజిస్టర్ కాబడిన ఆలయాలను పబ్లికేషన్ చేయు నిమిత్తము బాపట్ల జిల్లా అధికారి జే సూర్య ప్రకాష్ ఆదేశముల మేరకు రేపల్లె డివిజన్ ఇన్స్పెక్టర్ ఎస్ కుమార్ బాబు దేవాదాయ శాఖ ఈవోలు జి.నరసింహమూర్తి,కే నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ సిబ్బంది కే శ్రీనివాసరావు,పి విష్ణువర్ధన్ వగైరాలు కలిసి మండలంలో గల ఆలయాలను వెరిఫై చేసి వాటికి సంబంధించిన ట్రస్టీలు,పూజారులను అడిగి సమాచారము సేకరించి డీఈవో బాపట్ల వారికి ఈ రోజున 14 దేవస్థానములకు సంబంధించిన వివరములు ఇవ్వడమైనదని రేపల్లె ఇన్స్పెక్టర్ ఎస్ కుమార్ బాబు ఒక ప్రకటనలో తెలియపరిచారు.

## యూట్యూబ్ ఛానల్ జిల్లా అధ్యక్షుడిగా యన్నం




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన సీఎం న్యూస్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ యన్నం సురేష్ ను ఆంధ్రప్రదేశ్ యూట్యూబ్ ఛానల్ ఓనర్స్ అసోసి యేషన్ వారు బాపట్ల జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేశారు.ఆదివారం గుంటూరులోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ యూట్యూబ్ ఛానల్ ఓనర్స్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె కరిముల్లాషా చేతుల మీదుగా నియమాక పత్రాన్ని మరియు ఐడీ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ యూట్యూబ్ ఛాన ల్ ఓనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర కమిటీ దృష్టికి తీ సుకువెళ్లి తదనంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే దిశగ తన వంతు కృషి చేస్తానని సురేష్ అన్నారు.

# సామాజిక సేవలు విస్తృతం చేయాలి





## ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆవిర్భావ సభలో వక్తలు పిలుపు

### జిల్లా నూతన అధ్యక్షునిగా మండవ మురలీకృష్ణ ఏకగ్రీవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: సామాజిక సేవా రంగాల్లో కమ్మవారు ఎప్పుడూ ముందుంటారని, కమ్మ కులంలో ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవటమే కాకుండా సామాజిక సేవా రంగాల్లో ముందుండాలని పలువురు వక్తలు అన్నారు. ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నూతనంగా ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆవిర్భావసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ కమ్మవారి సేవా సంఘం నూతన కార్యాలయం ఏర్పాటుతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని తద్వారా సంఘం బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. వ్యవస్థాపక అధ్యక్షునిగా డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, గౌరవ అధ్యక్షులుగా చిడిపోతి వెంకటేశ్వరరావులను ఎన్నుకున్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం నూతన అధ్యక్షునిగా మండవ మురళీకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రధాన కార్యదర్శిగా అలా హనుమంతరావు, కోశాధికారిగా గార్లపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పావులూరి బాపయ్య చౌదరి, వడ్లమూడి లింగయ్య, అబ్బూరి నవీన్, కార్యదర్శులుగా లింగంగుంట సాయి వెంకటేష్, అధికార ప్రతినిధిగా రావుల పద్మజ, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా వడ్డెం పూడిపూడి వెంకట సుజాతలతో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా దుగ్గినేని వెంకట్రావు, మన్నం సుబ్బారావు, ఉన్నాం వెంకట్రావు, మద్దినేని నాగేంద్ర ప్రసాద్, మద్దినేని రామకృష్ణ, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కరిచేటి చంద్రశేఖర్ తదితరులని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండవ, కాకతీయ వృద్ధాశ్రమం అధ్యక్షులు తేళ్లపల్లి వెంకటేశ్వర్లు, కాకతీయ సేవ సమితి పూర్వ అధ్యక్షులు నాగబోయిన భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. సభలో కమ్మవారి సేవా సంఘం నూతన లోగో ఆవిష్కరణ చేశారు.




## అర్ధ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయండి

### - పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 ఏళ్ల వార్షికోత్సవాల సందర్భంగా నవంబర్ 5న విజయవాడలో జరుగు అర్ధ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు ఒంగోలులోని పిడిఎస్‌యూ జిల్లా కార్యాలయంలో జరిగిన గోడపత్రిక ఆవిష్కరణలో ఆయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుంచి ఆంధ్ర రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కార కోసం పిడిఎస్‌యు అవిశ్రాంతంగా పోరాటం చేసిందన్నారు. గల్లి నుంచి ఢిల్లీ దాకా జరిగిన అనేక కార్మిక కర్షక రైతాంగ పోరాటాలకు మద్దతు ఇచ్చిందని, భవిష్యత్తులో జరిగే అనేక రకాల పోరాటాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. 50 సంవత్సరాల విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించుకొని, భవిష్యత్తు పోరాటాన్ని రూపొందించుకోవటం కోసం జరుగుతున్న ఈ అర్ధ శతాబ్ద ఉత్సవ సభను జయప్రదం చెయాలనీ అన్ని వర్గాల వారికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సిహెచ్. శ్యామ్, నాయకులు అన్వేష్, కే.సుధాకర్, లక్ష్మణరావు, నిరంజన్, ఇలియాజ్, తదితరులు పాల్గొన్నారు.



## లిక్కర్ మాల్స్‌లో నిధుల గోల్‌మాల్ నిందితులను అరెస్టు చేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : లిక్కర్ మాల్స్‌లో రెండు కోట్ల రూపాయల నిధులను స్వాహా చేసిన రమణ చౌదరి, ఆ శాఖ అధికారులను అరెస్టు చేసి ప్రభుత్వ ఆదాయాన్ని దిగ మింగిన అధికారులను శిక్షించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వమే మద్యం షాపుల నిర్వహణ చేపట్టి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చాలని నిర్ణయంతో ఒంగోలు పట్టణ కేంద్రాలలో లిక్కర్ మాల్స్ ఏర్పాటు చేశారు. ఆ మాల్ లలో క్రయ విక్రయాలని కూడా ఎక్సైజ్ శాఖ ఆధీనంలోనే జరుగుతాయి. పేర్నమిట్ట సమీపంలోని డిపో నుండి మాల్స్‌కి లిక్కర్ రవాణా జరిగే సమయంలోనే, ప్రభుత్వానికి లెక్కలు చూపటంలో ఎక్సైజ్ శాఖ అధికారులు తారుమారు చేసి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారన్నారు. ఒంగోలు పట్టణంలో మంగమ్మ కాలేజీ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఒక లిక్కర్ మాల్ , మంగమూరు రోడ్డు సమీపంలో మరొక లిక్కర్ మాల్స్‌ను గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు నిర్వహించారు. తక్షణమే ప్రభుత్వం చేపట్టిన లిక్కర్ మాల్స్‌లో జరిగిన అమ్మకాలపై, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ప్రభుత్వముకు రావాల్సిన ఆదాయాన్ని, దోచుకున్న కానిస్టేబుల్ రమణ చౌదరిని దీనిలో బాగా స్వామ్యం కలిగిన పై స్థాయి అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.దీంతో పాటుగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ అధికారులు తో సంయుక్తంగా పూర్తిస్థాయి విచారణ చేపట్టాలన్నారు. రెండు మూడు రోజుల్లోనే ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ మంత్రిని కలిసి, రాష్ట్రస్థాయిలో విచారణ అధికారినీ నియమించాలని కోరుతామని సుజన్ తెలిపారు.

## విజయఫిజియోథెరఫీ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని రావిపాడు రోడ్డులో డా.విజయ భాస్కర్ నూతనంగా ఏర్పాటు చేసిన విజయ ఫిజియోధెరపి క్లినిక్‌ను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్తుముల అశోక్ రెడ్డిని హాస్పిటల్ నిర్వాహకులు మేళ తాళాలతో, వేద పండితులు వేద మంత్రాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫిజియోధెరపి కోసం నూతన పరికరాలతో ఈ ప్రాంతములో ఏర్పాటు చేయడం చాలా హర్షణీయమని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో కంభం మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు, కంభం పట్టణ నాయకులు, అర్ధవీడు, బేస్తవారిపేట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

### మీడియాతో కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ కో-ఆర్డినేటర్‌గా బిఆర్ గౌస్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నాపై ఉంచిన నమ్మకాని నిలబెట్టుకుంటానని, ఒంగోలు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ కో ఆర్డినేటర్ బీఆర్ గౌస్ అన్నారు. ఆదివారం ఒంగోలులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పిసిసి పిసిసి అధ్యక్షురాలు అయిన షర్మిల రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాశం జిల్లా ఇన్చార్జ్ అయినటువంటి దౌతు సత్యేంద్ర బాబు మరియు జిల్లా అధ్యక్షుడైన షేక్ సైదాకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆశలను ఆకాంక్షలను వమ్ము చేయకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ఇదేవిధంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పేరుతో ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని మోపటం తగదని, దీనికి నిరసనగా ఈనెల 5వ తేదీన ఒంగోలు నగరంలోని జిల్లా విద్యుత్ కార్యాలయం విద్యుత్ సౌతా ముందు నిరసన కార్యక్రమం చేపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం నాయకులు బిఆర్ గౌస్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యకర్తలు జిల్లా కార్యలయంలో బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన ఉద్దండి మల్లికార్జున రావు, జిల్లా ఉపాధ్యక్షుడు రసూల్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దాసరి రవి, జిల్లా నాయకులు ఉంగరాల శ్రీనివాసరావు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రవి, తెలగలపూడి బుజ్జి, రాయపాటి గిడియోన్, షేక్ కరీం భాష, దండుప్రోలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక మాస బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సిఐ

అద్దంకి మేజర్ న్యూస్: కార్తీక మాసం పురస్కరించుకుని అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు ఆదివారం అద్దంకి సిఐ పి.కృష్ణయ్య పరిశీలించారు. ఆలయం వెలుపల మరియు గుండ్లకమ్మ నదీ, పరిసర ప్రాంతాలను స్నాన ఘట్టాల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన స్వామి వారిని దర్శించుకుని పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ తెదేపా నేతలు కరిముల్లా, అంజయ్య, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



ఏపిపిఎస్‌సి ప్రత్యేకం

# మోడరన్ ఆంధ్రా హిస్టరి-డైరెక్ట్ ప్రశ్నలు

టెస్ట్ సిరీస్

**1. ఈ క్రింది వారిలో జస్టిస్ పార్టీ తరుపున మద్రాస్‌కి ముఖ్యమంత్రి కాని వారిని గుర్తించండి.**
1. బొబ్బిలిరాజా
2. పానుగల్లు రాజా
3. కుమారస్వామి రాజా
4. కె.వి.రెడ్డి నాయుడు

**2. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రి ఎవరు?**
1. సి. రాజగోపాలాచారి
2. టంగుటూరి ప్రకాశంగారు
3. ఒ.పి. రామస్వామి రెడ్డియార్
4. బొబ్బిలిరాజా

**3. 1953 అక్టోబర్1న ప్రారంభమయి 1956 అక్టోబరు 31న ముగిసిన ఆంధ్రారాష్ట్రంలో ఎన్నిసార్లు రాష్ట్రపతి పాలన విధించారు?**
1. ఒకసారి 2. రెండుసార్లు
3. మూడుసార్లు
4 రాష్ట్రపతి పాలన విధించలేదు.

**4. 1956 నవంబరు నుండి ప్రారంభమయి 2014 జూన్ 2న ముగిసిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కారణాలు ఏవయినా గాని ఎన్నిసార్లు రాష్ట్రపతి పాలన విధించడం జరిగింది?**
1. మూడుసార్లు 2. రెండుసార్లు
3. ఒకసారి 4. నాలుగుసార్లు

**5. 1983-84లో అత్యంత వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్న గవర్నర్‌ని గుర్తించండి.**
1. రామ్‌లాల్
2. శంకర్‌దయాళ్ శర్మ 3. కె.సి. అబ్రహం
4. కృష్ణకాంత్

**6. ఆంధ్రప్రదేశ్ మొదటి స్పీకర్ ఎవరు?**
1. సి.ఎం. త్రివేది
2. అయ్యదేవర కాళేశ్వరరావు
3. ఎస్. వెంకట రామయ్య
4. రొక్కం లక్ష్మీ నరసింహం దొర

**7. 1934లో మొదటి రాయలసీమ మహాసభ సమావేశం మద్రాస్‌లో జరిగింది. 1935 రెండవ రాయలసీమ మహాసభ సమావేశం జరిగింది ఎక్కడ?**
1. తిరుపతి 2. కర్నూల్
3. కడప 4. నంద్యాల

**8. 1937లో మద్రాస్‌లో రాయలసీమ-ఆంధ్రా నాయకుల మధ్య జరిగిన శ్రీబాగ్ ఒడంబడికపై ఎంతమంది సంతకాలు చేసారు?**
1. 7 2. 8
3. 12 4. 6

**9. అప్పటి మద్రాస్ ముఖ్యమంత్రి పానుగల్లు రాజా (1921-27) కాలంలో 1926 ఏప్రిల్ 26వ తేదీన ఆంధ్రా విశ్వవిద్యాలయం విజయవాడలోని హెూటల్ సెవిల్‌లో ప్రారంభమయింది. కాగా ఈ విశ్వ విద్యాలయాన్ని విశాఖపట్నానికి మార్చిన సంవత్సరం ఏది?**
1. 1930 సెప్టెంబరు 5
2. 1930 అక్టోబరు 5 3. 1931 జూన్ 4
4. 1930 డిసెంబరు 6

**10. ప్రస్తుతపు పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్, ఇంతకుమునుపు ఏ రాజ్యాంగ పదవిలో పనిచేసినారు?**
1. గవర్నర్ 2. కేంద్రమంత్రి
3. స్పీకర్ 4. కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్




**11. 1914 బెజవాడలో న్యాపతి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఆంధ్ర మహాసభ ఎన్నవది?**
1. 2వది 2. నాల్గవది
3. ఆరవది 4. ఎనిమిది

**12. ఆంధ్రదేశంలో మొట్టమొదటి కమ్యునిస్టు పత్రిక ఏది?**
1. విశాలాంధ్ర 2. ప్రజాశక్తి
3. చిత్రగుప్త 4. నవయుగ

**13. జన్మభూమి అనే జాతీయోద్యమ పత్రికను ప్రారంభించినది హిస్టరీ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అనే గ్రంథాన్ని రచించినది?**
1. అయ్యదేవర కాళేశ్వరరావు
2. న్యాపతి సుబ్బారావు
3. టంగుటూరి ప్రకాశం
4. భోగరాజు పట్టాభి సీతారామయ్య

**14. ఆంధ్రప్రదేశ్‌లో మొదటి మహిళా స్పీకర్ ఎవరు?**
1. శ్రీమతి ప్రతిభాభారతి
2. పుతుంబాక భారతి
3. నన్నపనేని రాజకుమారి
4. ఎర్నెని సీతాదేవి

**15. బ్రాహ్మణ వ్యతిరేక పార్టీ అయిన జస్టిస్ పార్టీ తొలి సమావేశం 1917లో మద్రాసు వెలుసల ఆంధ్రాలో ఎక్కడ జరిగినది?**
1. కోయంబత్తూరు 2. తిరువణ్ణామలై
3. పులివెందుల 4. బిక్కవోలు

**16. నాగలి ఇల్లు, చక్రం ఏ రాజకీయపార్టీ యొక్క అధికార చిహ్నం?**
1. సిపిఐ 2. సిపిఎం
3. టిడిపి 4. సిపిఎంఎల్

**17. ఈ క్రింది గ్రంథాలలో సరికాని జతను గుర్తించండి.**
1. నా జీవన నౌక - గొట్టిపాటి బ్రహ్మయ్య
2. నా జీవిత యాత్ర - న్యాపతి సుబ్బారావు
3. నా జీవిత యాత్ర - టంగుటూరి ప్రకాశం
4. నా జీవిత కథ - అయ్యదేవర కాళేశ్వరరావు

**18. ఆంధ్రరాష్ట్రం 1953లో ఏర్పడగా హైదరాబాద్ రాష్ట్రం ఏర్పడినది ఎన్నడు?**
1. 1764 2. 1769
3. 1757 4. 1724

**19. కప్పలు అనే నాటకాన్ని రచించినది?**
1. ఆరుద్ర 2. సి.నా.రె.
3. శివారెడ్డి 4. ఆత్రేయ

**20. ఆంధ్రదేశంలో 'కర్నూల్ సర్క్యులర్' ఏ సందర్భంగా సంచలనాత్మకం అయినది?**
1. వందేమాతర ఉద్యమ సందర్భం
2. క్విట్ ఇండియా ఉద్యమ సందర్భం
3. ఉప్పు సత్యాగ్రహ సందర్భం
4. సహాయనిరాకరణ ఉద్యమ సందర్భం

**21. ఉప్పు సత్యాగ్రహం సమయాన ఆంధ్రాలో అరెస్టయిన మొదటి మహిళ?**
1. ఉన్నవ లక్ష్మీ బాయమ్మ
2. ఆచంట లక్ష్మీ రుక్మిణీపతి
3. భారతి దేవీరంగ
4. దువ్వూరి సుబ్బమ్మ

**22. 'జమీన్ రైతు' పత్రికను నెల్లూరు వెంకట్రామా నాయుడు నెల్లూరులో ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**
1. 1931 2. 1930
3. 1942 4. 1929

**23. నవయుగ వైతాళికుడు బిరుదు పొందినది ఈ క్రింది వారిలో ఎవరు?**
1. గుర్రం జాషువ
2. గురజాడ అప్పారావు 3. బోయి భీమన్న
4. దేశిరాజు పెదబాపయ్య

**24. "వీరగంధం తెచ్చినారము, వీరుడెవ్వడో తెలుపుడి" - ఈ గీతం పాడినది ఏ సందర్భంలో?**
1. వందేమాతరం
2. శాసన ఉల్లంఘనం 3. క్విట్ ఇండియా
4. ఆంధ్రా రాష్ట్ర పోరాటంలో

**25. 1934 లో ఆంధ్రా సోషలిస్టు పార్టీని విజయవాడలో స్థాపించినది?**
1. మద్దూరి అన్నపూర్ణయ్య
2. పుచ్చలపల్లి సుందరయ్య
3. ఎన్.జి. రంగా
4. క్రొవ్విడి లింగరాజు

జవాబులు :
**1)3, 2)1, 3)1, 4)2, 5)1, 6)2, 7)3, 8)1, 9)1, 10)3, 11)1, 12)3, 13)4, 14)1, 15)3, 16)3, 17)2, 18)4, 19)4, 20)2, 21)2, 22)2, 23)2, 24)2, 25)3**



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## విద్య, ఉద్యోగ సమాచారం



**పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు తేదీలు**

ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వ పరీక్షల విభాగం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 28వ తేదీ నుంచి నవంబరు 11వ తేదీలోపు విద్యార్థులు ఫీజు చెల్లించాలి. ఆలోపు కట్టలేని వారు ఆలస్య రుసుముతో చెల్లించాలి. నవంబర్ 12వ తేదీ నుంచి నవంబరు 18వ తేదీ వరకు చెల్లిస్తే రూ.50, నవంబర్ 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు రూ.200.. నవంబరు 26వ తేదీ నుంచి నవంబరు 30వ తేదీ వరకు రూ.500 ఆలస్య రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఈ పరీక్ష ఫీజు ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి. పాఠశాల లాగిన్ ద్వారా ప్రధానోపాధ్యాయులు చెల్లించవచ్చు. రెగ్యులర్ విద్యార్థులు రూ.125, సప్లిమెంటరీ రాసేవారు మూడు సబ్జెక్టుల వరకు రూ.110, అంతకంటే ఎక్కువ ఉంటే రూ.125, వృత్తి విద్యా విద్యార్థులు అదనంగా రూ.60 చెల్లించాలి. వయసు తక్కువగా ఉండి పరీక్షలకు హాజరయ్యే వారు రూ.300.. మైగ్రేషన్ సర్టిఫికెట్ అవసరమయ్యే వారు రూ.80 చెల్లించాలి. పూర్తి వివరాలకు విద్యార్థులు తమ పాఠశాల ప్రధానో పాధ్యా యులను సంప్రదించి తెలుసుకోవచ్చు.

**ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫీజు....**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అక్టోబరు 21వ తేదీ నుంచి నవంబరు 11వ తేదీ వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. రూ.1000 ఆలస్య రుసుముతో నవంబరు 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చు. మొదటి లేదా రెండో ఏడాది చదివే విద్యార్థులు జనరల్ థియరీ సబ్జెక్టులకు రూ.600, సెకండ్ ఇయర్ ప్రాక్టికల్ పరీక్షలకు రూ.275, బ్రిడ్జి కోర్సు సబ్జెక్టులకు రూ.165 చొప్పున ఫీజు చెల్లించాలి.

**ఏపీపీఎస్సీ కొత్త చైర్‌పర్సన్‌గా ఏఆర్ అనురాధ..**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏపీపీఎస్సీ చైర్మన్‌గా రిటైర్డ్ పోలీస్ అధికారిణి ఏఆర్.అనురాధ ప్రభుత్వం నియమించింది. ఏఆర్ అనురాధ ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ విభాగానికి అధిపతిగా పనిచేసిన మొదటి మహిళా ఐపీఎస్ అధికారి.

**గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతం**

తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో మొత్తం 46 పరీక్ష కేంద్రాల్లో అక్టోబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు అన్ని పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించారు. పటిష్ట భద్రత ఏర్పాటు చేసి, సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించారు. 67శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు అధికారులు తెలిపారు.

**కాళోజీ వర్సిటీ నోటిఫికేషన్**

తెలంగాణ రాష్ట్రంలోని కాళోజీ నారాయణరావు ఆరోగ్య యూనివర్సిటీ 2024-25 విద్యా సంవత్సరానికి పలు కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్లు విడుదల చేసింది. మేనేజ్‌మెంట్ కోటాలో బీడీఎస్ ప్రవేశాల్లో భాగంగా రెండో దశ కౌన్సెలింగ్‌లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి మాప్‌అప్ రౌండ్ నిర్వహిస్తోంది. ఈ మేరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించింది. బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీయూఎంఎస్, బీఎన్‌వైఎస్ కోర్సుల్లో ప్రవేశాలకూ ప్రకటన వెలువరించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఆయుష్ కాలేజీల్లో ప్రవేశాలకు కన్వీనర్ కోటా కింద మొదటి దశ కౌన్సెలింగ్ ప్రక్రియ కోసం వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలని విద్యార్థులకు సూచించింది. పూర్తి వివరాలు వర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

**జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీ**

తెలంగాణలో విద్యుత్తు పంపిణీ సంస్థల్లో ఖాళీగా ఉన్న జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీకి డిస్కంలు రంగం సిద్ధం చేశాయి. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ, వరంగల్ కేంద్రంగా ఉన్న ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థల్లో కలిపి 3,500 వరకు జేఎల్‌ఎం, ఇతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీకి ఈ నెలలోనే నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ**

ఆంధ్రప్రదేశ్‌లోని బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు. త్వరలో జరగబోయే మెగా డీఎస్సీకి సంబంధించి 26 జిల్లా కేంద్రాల్లో స్టడీ సర్కిళ్ల ద్వారా శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉచిత డీఎస్సీ శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి స్టైఫండ్ కింద రూ.1500లతోపాటు స్టడీ మెటీరియల్ కొనుగోలుకు రూ.1000 అదనంగా అందిస్తారు.

# స్వాములకు అన్నదానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల తనయుడు



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానం మరియు శివాలయంలో అసల మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేష్ రెడ్డి ఆదివరం ప్రారంభించారు. తొలుత ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములు మరియు సకల మాల ధారణ స్వాములకు అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందని కందుల విగ్నేష్ రెడ్డి అన్నారు. అన్నదానంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రత్యేక పూజలలో కందుల విగ్నేష్ రెడ్డిని ఘనంగా గురు స్వాములు, అయ్యప్ప దేవస్థానం కమిటీ సభ్యులుఘనంగా సత్కరించారు.

## సందీప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ



చీరాల, మేజర్‌న్యూస్: జె.కె.గోజుర్యు కరాటే వారి ఆధ్వర్యంలో విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఆదివారం 23వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు జరిగినవి. ఈ పోటీలలో బాపట్ల జిల్లా చీరాలకు చెందిన సందీప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు సీనియర్ కాటా విభాగంలో షేక్ ముస్తకీమ్ మొదటి స్థానాన్ని, పి.భార్గవ్ రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జూనియర్ కాటా విభాగంలో షేక్ అబ్దుల్ కలాం మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ పోటీలలో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు 700 మంది వరకు పాల్గొన్నారు. సందీప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తుళ్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటితరం విద్యార్థిని విద్యార్థులు శరీర ధారుఢ్యాన్ని పెంపొందించే యుద్ధ కళల యందు తప్పనిసరిగా శిక్షణ పొందాలని తెలియజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ లావణ్య, అనంతలక్ష్మి ఇతర ఉపాధ్యాయులు విజేతలను, కరాటే టీచర్ ఎన్.శివప్రసాద్‌ను ప్రశంసించారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఏపి, టిఎస్ చీఫ్ ఇంచార్జ్ రాపోలు సుదర్శన్ విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఆటల పోటీలలో గెలుపొందిన మహిళా కళాశాల విద్యార్థినులు



చీరాల, మేజర్‌న్యూస్: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాల క్రాస్ కంట్రీ మెన్ అండ్ ఉమెన్ 10 కిలోమీటర్ల పోటీలలో యార్లగడ్డ అన్నపూర్ణాంభ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థులు పాల్గొని వరుసగా నాలుగవసారి ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళి మాట్లాడుతూ ఈనెల 18న కర్నాటకలోని మంగళూరు యూనివర్సిటీలో జరుగు క్రాస్ కంట్రీ మెన్ అండ్ ఉమెన్ పోటీలకు నాగార్జున యూనివర్సిటీ తరపున పాల్గొనుటకు మా కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని అన్నారు. వారు వి.చెన్నలీల నాలుగవ సంవత్సరం, ఎన్.రమ్య జాయ్ నాలుగవ సంవత్సరం, మేఘన మూడవ సంవత్సరం చదువుచున్నారన్నారు. వారిని కళాశాల పీడీ నీల కుమారి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## గుర్తు తెలియని మహిళ మృతి



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మద్దిపాడు పోలీసు వారి సమాచారము మేరకు సుమారు 50 నుండి 60 సంవత్సరాలు మధ్య వయస్సు గల గుర్తు తెలియని మహిళ గ్రోత్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ 1వ తేదీ రాత్రి సమయంలో రోడ్డు పక్కన పడి ఉండటం గమనించిన హైవే పోలీస్ వారు అంబులెన్స్ ద్వారా ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ కు పంపించడం జరిగింది. ట్రీట్మెంట్ తీసుకుంటూ ఈరోజు ఉదయం చనిపోవడం జరిగింది. ఈ మహిళ యొక్క మృత దేహం రిమ్స్ హాస్పిటల్లో మార్చురీలో ఉన్నది, సదరు మహిళను ఎవరైనా గుర్తుపట్టినట్లయితే మద్దిపాడు పోలీసు వారికి సమాచారం తెలియజేశారు.

## రిటైర్డ్ టీచర్, మాజీ జిల్లా బీఎస్పీ అధ్యక్షులు జగన్నాథం సంగీతరావు మృతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలో రిటైర్డ్ టీచర్, మాజీ జిల్లా బిఎస్పి అధ్యక్షులు జగన్నాధం సంగీతరావు(96) అనారోగ్య కారణాలతో మృతి చెందారు. సంగీతరావు భౌతికాయాన్ని చీమకుర్తి మండల పెన్షన్ల సంఘం నాయకులు పూలమాలలు వేసి సంగీతరావుకు ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, ఈ సందర్భంగా మండల పెన్షనర్ల సంఘ నాయకులు మాట్లాడుతూ చీమకుర్తిలో పెన్షనర్ల సంఘం స్థాపనకు జగన్నాథం సంగీతరావు ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో చీమకుర్తి మండల పెన్షనర్ల సంఘ అధ్యక్షులు మర్రి లక్ష్మీనారాయణ, నాయకులు షేక్ ఆజాద్, దేవిడ్, ఉప్పుతోళ్ల నారాయణ, గోపి, డి.సోమయ్య, బి.వెంకటేశ్వర్లు, పి.వెంకయ్య, నాగేశ్వరరావు, డి.ఎలమంద, పి సుబ్బారావు చల్లా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో 434 రక్తదానం



అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో రక్తదాన విభాగ డైరెక్టర్, రోటరీ సెక్రటరీ చుండూరి మురళి సుధాకర్ రావు ప్రోత్సాహంతో 434 రక్తదాన కార్యక్రమం ఆదివారం జరిగింది. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న కటారపు ప్రసన్నకు అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు సూచించడంతో, బాధిత కుటుంబ సభ్యులు రోటరీ క్లబ్ సెక్రటరీ చుండూరి మురళి సుధాకరరావుని సంప్రదించారు. దీనిపై స్పందించిన రోటరీ సెక్రటరీ చుండూరి మురళి సుధాకరరావు, వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న వినుకొండ శివచంద్రకుమార్‌ను రక్తదానానికి ప్రోత్సహించి, రక్తాన్ని అందజేయించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, వై.రమేష్ బాబు పాల్గొన్నారు. రక్తదానం వంటి సేవా కార్యక్రమాలపై అవగాహన పెంచుతూ, ఇప్పటివరకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 434 రక్తదానాలు పూర్తి చేసిన మురళి సుధాకరరావు సేవలను రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య ప్రశంసించారు.

## నూతన లారీ ఓనర్స్ అసోసియేషన్ ఏర్పాటు



కంభం, మేజర్‌న్యూస్: మూడు మండలాలకు సంబంధించిన లారీ ఓనర్స్ నూతన అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. కంభం మండలం నుండి నూతన అధ్యక్షులుగా ఎన్.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ఎం.షాకీర్ బేగ్, అర్ధవీడు మండలం నుండి నూతన అధ్యక్షులుగా సి.గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా జి.వెంకట రామిరెడ్డి, బేస్తవారిపేట మండలం నుండి నూతన అధ్యక్షులుగా ఎం.మస్తాన్ బేగ్, ఉపాధ్యక్షులుగా ఏ.కొండలరావులను ఎన్నుకున్నారు. ఇకనుండి మూడు మండలాలకు సంబంధించిన కమిటీకి మా పూర్తి సహకారం అందిస్తామని లారీ ఓనర్స్ తెలియజేస్తూ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కంభం ఉపసర్పంచ్ ఖాసీం హాజరై అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఉపసర్పంచ్ సయ్యద్ ఖాసిం మాట్లాడుతూ మిల్లుల యజమానులు రైతులు అలాగే లారీలను ఉపయోగించుకునేవారు ప్రతి ఒక్కరు లారీ యూనియన్ వారిని సహకరించాలని ఆయన కోరారు.

## భవనం పైనుంచి కార్మికుడు దుర్మరణం



అద్దంకి మేజర్‌న్యూస్: భవనం పై అంతస్తు నుంచి కిందపడిన భవన నిర్మాణ కార్మికుడు పవన్ కుమార్ రెడ్డి (34) దుర్మరణం చెందాడు. ఈసంఘటన ఆదివారం సాయంత్రం అద్దంకి పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు అందించిన సమాచారం మేరకు వాసవినగర్ లోని ప్రవేట్ వైద్యశాల రెండో అంతస్తులో మరమ్మతులు చేస్తున్న భవన నిర్మాణ కార్మికుడు పట్టు కోల్పోవడంతో జారి కిందపడ్డాడు. దీంతో తలభాగంలో తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడు. మృతుని స్వస్థలం సంతమాగులూరు మండలం ఏల్చూరు శివారు రామిరెడ్డిపాలెం. కాగా గత కొన్నేళ్లుగా అద్దంకి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురు రహదారిలో కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. భార్య అంజలి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న భార్య, భర్త మృతదేహం వద్ద భోరున విలపించింది. ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా సంఘటన జరిగిన తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## 117 మందికి ఉచిత వైద్య పరీక్షలు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: పొ దిలి ఎయిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కొనకనమిట్ల సచివాలయంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. జనరల్ ఫిజిషియన్ డాక్టర్ బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో షుగరు, ఈసీజీ, తదితర పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగామందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు: ఎస్ఐ




మద్దిపూడి, మేజర్‌న్యూస్: మద్దిపూడి మండల పరిధి లోని గ్రామాల్లో ప్రభుత్వం నిర్దేశించిన వైన్‌షాపులలో తప్ప మిగిలిన ప్రాంతాలలో ఎటువంటి బెల్ట్ షాపులు నిర్వహించిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ బాబు హెచ్చరించారు. సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకొన బడును. బెల్టు షాపులు నిర్వహణ అలవాటుగా ఉన్నవారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. మద్యం దుకాణాల నుంచి 12 బాటిలు బెల్ట్ షాప్ లకి మద్యం సరఫరా చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## 70 మంది రైతులకు 25 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరు

అద్దంకి మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు అద్దంకి మండలంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కొరకు దరఖాస్తు చేసుకొన్న 70మంది లబ్దిదారులకు 25పరివర్తకములు మంజూరైనట్లు ఆ శాఖ ఈఈ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. మండలంలో ప్రధానముగా వెంపరాల, కుంకుపాడు గ్రామాలకు సంబంధించిన రైతులకు లబ్ధి చేకూర్చుటకు సదరు పరివర్తకాలు సోమవారం నుండి అందచేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా దొంగతనానికి గురైన పరివర్తకాలను కూడ త్వరితముగా మార్చుటకు వ్యవసాయ వినియోగదారులు విద్యుత్ కార్యాలయం నందు సంప్రదించవలసినదిగా తెలిపారు.

## సిపిఎం కార్యదర్శిగా బాబురావు



చీరాల, మేజర్‌న్యూస్: సీపీఎం చీరాల ప్రాంతీయ కమిటీ కార్యదర్శిగా ఎన్.బాబు రావు తిరిగి ఎన్నికయ్యారు. శని, ఆదివారాల్లో రెండు రోజులపాటు స్థానిక అంబేద్కర్ భవన్లో జరిగిన సిపిఎం 11వ మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ఎం.వసంతరావు, బి.హరిప్రసాద్, జి.ప్రతాప్ కుమార్, కె.సుందర్, కె.రంగారావు, రేఖ, చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# సభ్యత్వ నమోదును బాధ్యతగా చేపట్టాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: టీడీపి సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమ రావతి గ్రౌండ్‌లో పట్టణ టీడీపి కార్యకర్తల సమావేశం ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కనిగిరికి రాష్ట్ర స్థాయి లో మంచి గుర్తింపు వచ్చేలా అందరూ కష్టపడి చేశారని అన్నారు. ఇదేవిధంగా సభ్యత్వ నమోదును చేయాలని కోరారు. కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేశారు. మునిసిపాలిటీలో కూడా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్య లపై వచ్చేవారు అర్జీతో పాటు జిరాక్స్, ఆధార్ కార్డు కలిపి అధికారులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, టీడీపి రాష్ట్ర నాయకులు రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, వివిఆర్ మనోహరరావు, తమ్మనేని వెంకటరెడ్డి, ఐవి నారాయణ, గుడిపాటి ఖాదర్, రోషన్ సంధాని, జంషీర్, తిరుపాలు, అహ్మద్, షరీఫ్, సద్గురు మూర్తి, కొట్టే ప్రసాద్, కాసుల శ్రీరాములు యాదవ్, బుల్లా బాల బాబు, కరణం అరుణ, వాజిదా, తులసి, పార్వతి, దొర సాని, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి విరాళం



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ప్రభుత్వాసుపత్రి అభి వృద్ధికి పామూరు మండలం ఎంఈఓ కరుణ కుమారి, వెలిగండ్ల మండలం ఎంఈఓ దేవిరెడ్డి రామిరెడ్డి, మం డలాల ఉపాధ్యాయులు 30 వేలు నగదును ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ఆదివారం అందజే శారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా విరాళం అందజేయడం పట్ల వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భైరవకోనలో ప్రముఖుల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఆదివారం పలు వురు ప్రముఖులు, భక్తులు పూజలు చేశారు. జిల్లా పోలీసు సూపరెండెంట్ కార్యాలయంలో పోలీసు శిక్షణా కేంద్రం డియస్పీ డి.లక్ష్మణకుమార్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డియస్పీ దంపతులు ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రి ముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి, ఇతర శివలింగాలను దర్శించుకుని పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహి ంచి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవ స్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి ఆధ్వ ర్యంలో అర్చకులు డియస్పీ దంపతులను దేవస్థానం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించారు. అదేవిధంగా ఆదివారం కార్తీకమాసం కావడంతో ఉదయం అర్చకులు అమ్మవారు స్వామివార్లను విశేష అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పర్యా టకులు,మాలధారణ స్వాములు అధికసంఖ్యలో పాల్గొ ని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తు లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం ఇఓ వంశీ కృష్ణారెడ్డి, సిబ్బంది అన్నివసతులు కల్పించారు. ఈ పూ జా కార్యక్రమంలో భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాయానికి చిరునామా తెదేపా నాయకుడు నిజాం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న వారికి సాయం చేయటం లో ముందుంటారు చందోలు గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు నిజాం. పొన్నూ రు పట్టణానికి చెందిన నిరు పేద మెకానిక్ కూతురు పఠాన్ శరీనా కాల్మీ ను అనారోగ్యం కారణంగా వైద్యశా లలో చూపించగా బ్రెయిన్‌కి సంబంధించి వ్యాధితో ఇబ్బందికి గురవుతుందని వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రైవేట్ వైద్యశాలకు తరలి ంచగా తండ్రి తెచ్చుకున్న డబ్బులు అయిపోయి ఇబ్బం దులు పడుతున్నానని స్నేహితులకు చెప్పగా వారు ఆర్థిక సాయం కోసం బంధువైన చందోలు గ్రామ తెదేపా నాయకుడు నిజాం కు తెలపగా వెంటనే స్పందించి 20 వేల రూపాయలు తన వంతు సాయం అందించారు. ఇంకా చిన్నారి యందు దయవుంచి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఖుడుస్ టీడీపీ 7 వర్డ్ ప్రెసి డెంట్, ఈర్ల గురువయ్య మాజీ కార్పొరేటర్, ఎస్ ఎం. జాదా మిర్చి యార్డ్ మాజీ డైరెక్టర్, సూర్య శ్రీని వాసరావు టీడీపీ 15 వర్డ్ ప్రెసిడెంట్, షైక్ ఖాసీం షరీఫ్ టీడీపీ నాయకులు, మొహమ్మెద్ ఇంతియాజ్ పాల్గొన్నారు.



# గంగమ్మకు పూజలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటిగంగ సన్నిధిలో గంగా భవానీ అమ్మవారికి భక్తులు కార్తీక మాసం ఆరంభం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి మెట్టల బాలరాజు, అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ఎన్.కామేశ్వర శర్మ, ప్రకాశరావు శర్మ అమ్మ వారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహిం చారు. అమ్మవారికి నైవేద్యాలు,పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి, జంతు బలులిచ్చి మొక్కులు చెల్లిం చారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తు లు పూజలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ పి.కార్తీక్, చైర్మన్ కొసన గురుబ్రహ్మం, ఆర్‌పి ప్రసాద్, సిబ్బంది పర్యవేక్షించారు

# విద్యారంగ పరిరక్షణకు యుటిఎఫ్ ఎనలేని కృషి



కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యారంగ పరిరక్షణకు ఎనలేని కృషి యుటిఎఫ్ చేసిందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ము క్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు.యుటిఎఫ్ స్వర్ణోత్సవా లలో భాగంగా కనిగిరి జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసిం హ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సంధర్భంగా మాట్లాడు తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వం తు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలి పారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జిల్లా యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు కోశాధి కారి చిన్న స్వామి, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, మాలకొండ రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.రా ము, జిల్లా కార్యదర్శులు టి.రమణారెడ్డి, ఖాజా రహమ తుల్లా,నాలుగు మండలాల యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు. మండల డివిజన్ స్థాయిలో ఆటల పోటీలో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజే శారు. కనిగిరి హెచ్.ఎం.పాడు, పి.సి.పల్లి, వెలిగండ్ల మం డలాల నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి యుటిఎఫ్ అధ్యక్షు లుగా బి.మల్లిఖార్జున, ప్రధాన కార్యదర్శిగా పి.నరసిం హం, కోశాధికారిగా కె.వి.బాలకృష్ణ, వెలిగండ్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా టీ.వీ.సుబ్బారెడ్డి, బి.మాల్యాద్రి, హెచ్.ఎం.పాడు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎస్.కె.జిలాని, యం.బ్రహ్మయ్య, పి.సీ.పల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా రమేషు ఏసుబాబుని ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది.

# దేవాలయాలను దర్శించుకున్న సుమన్





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఎన్నో యుగాల నుండి ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయాలను కార్తీకమాసం సం దర్భంగా ప్రముఖ చలనచిత్ర కథానాయకుడు సుమన్ తన పరివారంతో ఆదివారం ఉభయ దేవాల యాలను దర్శించుకున్నారు. సినిమా హీరో సుమన్ రాక సంద ర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకే శవరెడ్డి, దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు ఇమ్మ డిశెట్టి వెంకట సుబ్బారావు, ఉభయ దేవాల యాల్లోని ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శర్మ, పాలంక ప్రసాద్ శర్మలు సుమన్‌చే ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం ఆలయ మర్యాదలతో దేవస్థానం శేష వస్త్రాలను బహుకరించి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్తీక మాసంలో సుదూర ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుండి ఎంతోమంది ఉన్న త స్థాయి అధికా రులు ఆయా రాష్ట్రాల ప్రముఖ రాజకీయ నాయకులు వ్యాపారులు ఈ కార్తీకమాసంలో త్రిపురాంతకంలోని ఉభయ దేవాలయాల్లోని దేవేరులను దర్శించుకు ంటారు. ఈ క్రమంలోనే పౌరాణిక సినిమాలో దేవుళ్ళ పాత్రను పోషించిన సుమన్ ఆదివారం ఉభయ దేవాల యాలను దర్శించుకోవడం చెప్పుకోదగిన విషయం. సు మన్ వెంట హైదరాబాద్ చెన్నై తదితర ప్రాంతాల నుం డి వచ్చిన ఆయన అనుచరులు కూడా అధిక సంఖ్యలో వచ్చి ఆదివారం ఈ దర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమన్ రాక సందర్భంగా త్రిపురాంతకం పోలీస్ శాఖ వారు బందోబస్తు నిర్వహించారు. పోలీసు బందోబస్తులో శ్రీను, ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి, శివారెడ్డి, ఆలయ సిబ్బంది, భద్రత సిబ్బంది భద్రత ఏర్పాట్లు నిర్వహించారు.

# దేవుని కృపతో వనగూరిన సంపదలో సగం పేదలకు

**షాలెం రాజు**



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: స్వయంకృషితో తాను సంపాది ంచిన సంపదలో సగభాగం పేద వర్గాలకు అందిస్తానని గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఖైతేపల్లి షాలెం రాజు అన్నారు.ఆదివారం మండలంలోని పెదలంక దళితవాడ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన నిత్యవసర వస్తు వుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న షాలెంరాజు మాట్లాడుతూ కృష్ణానది పరివాహక లంక గ్రామాలలో వరదల కారణంగా నష్టపోయిన పేదవర్గాల ను ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తున్నామ న్నారు.వరదలు తగ్గుముఖం పట్టిన నాటి నుండి పలు గ్రామాలలో పేద వర్గాలకు భోజన వసతి కల్పించామ న్నారు.అదేవిధంగా పలు ప్రాంతాలలో దుప్పట్లు, దుస్తు లు,నిత్యవసరాలు అందించడం జరిగిందన్నారు. అదే విధంగా ఈరోజు పెదలంక దళిత వాడ కు చెందిన 250 మంది పేదవారిని గుర్తించి ఒక్కొక్కరికి 12 రకాల నిత్యా వసర సరుకులతో కూడిన కిట్టులను అందించామ న్నా రు.రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో పూరి గుడిసె లేని ప్రాంతంగా చూడాలని తాను దేవుడిని ప్రార్థిస్తున్నాన న్నారు.పల్లె ప్రాంతాలలో అందరూ సోదర భావంతో మెలి గిన నాడు ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో పెదలంక గ్రామ సర్పంచ్ వేములపల్లి వీరాంజనేయులు,అమృతలూరు మాజీ ఎంపీపీ గొట్టిపా టి భాను గంగాధర్,ఎంపీటీసీలు దున్న తిరుపతి బాబు (పల్లి కోన)నన్నెపాముల చంటి(పెదలంక) శుద్ధపల్లి ము రళి,యడ్లపల్లి రవికిరణ్,నాదెండ్ల జాన్ పాల్, చిలకా మోహన్,పలువురు గ్రామ పెద్దలు,షాలెం రాజు మిత్రు లు,గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే ముత్తుముల



రాచర్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాచర్ల గ్రామ ంలో ఆనారోగ్యంతో బాధపడుతూ చికిత్స అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకొనుచున్న ప్రభుత్వ ఉపాధ్యా యులు కుప్పాల రమేష్ బాబు, రాచర్ల ఐటీడీపీ మం డల అధ్యక్షులు పఠాన్ సనాఉల్లాఖాన్‌లను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పరామర్శించి వారి ఇరువురి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారితో పాటు మండల అధ్యక్షులు కటికే యోగానంద్, గోపిరెడ్డి జీవన్ రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.